# సువార్త చెయ్యడానికి ఒక <u>ఏజ్ లిమిట్</u> లేదా?

# ఎవరు సువార్తికులు? ఎవరు బోధకులు?

==================================

పరమతండ్రి అయిన యావె ఇశ్రాయేలీయులలో సైన్యముగా వెళ్లువారికి ఒక ఏజ్ లిమిట్ పెట్టాడు: ఎవరు బడితే వారు సైన్యములో చేరిపోవడానికి లేదు.

అదేవిధంగా యాజకత్వానికి కూడా ఒక ఏజ్ లిమిట్ పెట్టాడు: ఎవరు బడితే వారు యాజకత్వం చేయడానికిలేదు.

సంఖ్యా 1: 3. ఇశ్రాయేలీయులలో సైన్యముగా వెళ్లు వారిని, అనగా ఇరువది యేండ్లు మొదలుకొని పైప్రాయముగల వారిని, తమ తమ సేనలనుబట్టి నీవును అహరోనును లెక్కింపవలెను.

సంఖ్యా 1:20, 21, 24, 26, 28, 30, 32, 34, 36, 38, 40, 42, 45.  మొత్తం **<u>14 రిఫరెన్సులు</u>** ఇరువది యేండ్లు మొదలుకొని పైప్రాయముగల వారిని సైన్యములో చేర్చమని పరమతండ్రి అయిన యావె చెప్పాడు. వారు ఆ ప్రకారమే చేసారు. అందులో లేవీ గోత్రం లేదు. దానిని లెక్కించవద్దని యావె చెప్పాడు.

18. ఇరువది ఏండ్లు మొదలుకొని పై ప్రాయముగలవారు తమ తమ వంశావళులను బట్టి తమ తమ వంశములను తమ తమ పితరుల కుటుంబములను తమ తమ పెద్దల సంఖ్యను తెలియచెప్పగా

20. ఇశ్రాయేలు ప్రథమ కుమారుడైన రూబేను పుత్రుల వంశావళి. తమ తమ వంశములలో తమ తమ పితరుల కుటుంబములలో ఇరువది యేండ్లు మొదలుకొని పై ప్రాయము కలిగి సేనగా వెళ్లువారందరి సంఖ్యను తెలియ చెప్పగా రూబేను గోత్రములో లెక్కింపబడిన వారు నలుబది యారువేల ఐదువందలమంది యైరి.

21. షిమ్యోను పుత్రుల వంశావళి. తమ తమ వంశములలో తమ తమ పితరుల కుటుంబములలో ఇరువదియేండ్లు22. మొదలుకొని పై ప్రాయము కలిగి సేనగా వెళ్లువారందరి పెద్దల సంఖ్యను తెలియచెప్పగా

23. షిమ్యోను గోత్రములో లెక్కింపబడినవారు ఏబది తొమ్మిదివేల మూడు వందలమందియైరి.

Isaac E. Kusuma

24. గాదు పుత్రుల వంశావళి. తమ తమ వంశములలో తమ తమ పితరుల కుటుంబములలో ఇరువది యేండ్లు మొదలుకొని పైప్రాయము కలిగి సేనగా వెళ్లువారందరి సంఖ్యను తెలియచెప్పగా 25. గాదు గోత్రములో లెక్కింపబడినవారు నలుబది యయిదువేల ఆరువందల ఏబదిమంది యైరి.

26. యూదా పుత్రుల వంశావళి. తమ తమ వంశములలో తమ తమ పితరుల కుటుంబములలో ఇరువది యేండ్లు మొదలు కొని పైప్రాయము కలిగి సేనగా వెళ్లువారందరి సంఖ్యను తెలియచెప్పగా 27. యూదా గోత్రములో లెక్కింపబడిన వారు డెబ్బది నాలుగువేల ఆరువందలమంది యైరి.

28. ఇశ్శాఖారు పుత్రుల వంశావళి. తమ తమ వంశములలో తమ తమ పితరుల కుటుంబములలో ఇరువది యేండ్లు మొదలుకొని పై ప్రాయము కలిగి సేనగా వెళ్లువారందరి సంఖ్యను తెలియచెప్పగా 29. ఇశ్శాఖారు గోత్రములో లెక్కింపబడిన వారు ఏబది నాలుగువేల నాలుగువందల మంది యైరి.

30. జెబూలూను పుత్రుల వంశావళి. తమ తమ వంశములలో తమ తమ పితరుల కుటుంబములలో ఇరువదియేండ్లు మొదలుకొని పైప్రాయము కలిగి సేనగా వెళ్లువారందరి సంఖ్యను తెలియచెప్పగా 31. జెబూలూను గోత్రములో లెక్కింపబడిన వారు ఏబది యేడువేల నాలుగువందల మందియైరి.

32. యోసేపు పుత్రుల వంశావళి, అనగా ఎఫ్రాయిము పుత్రుల వంశావళి. తమ తమ వంశములలో తమ తమ పితరుల కుటుంబములలో ఇరువది యేండ్లు మొదలుకొని పై ప్రాయము కలిగి సేనగా వెళ్లు వారందరి సంఖ్యను తెలియచెప్పగా 33. యోసేపు గోత్రములో లెక్కింపబడిన వారు నలుబదివేల ఐదువందల మందియైరి.

34. మనష్షే పుత్రుల వంశావళి. తమ తమ వంశములలో తమ తమ పితరుల కుటుంబములలో ఇరువది యేండ్లు మొదలుకొని పై ప్రాయము కలిగి సేనగా వెళ్లువారందరి సంఖ్యను తెలియచెప్పగా 35. మనష్షే గోత్రములో లెక్కింప బడినవారు ముప్పది రెండువేల రెండు వందల మందియైరి.

36. బెన్యామీను పుత్రుల వంశావళి. తమ తమ వంశములలో తమ తమ పితరుల కుటుంబములలో ఇరువదియేండ్లు మొదలుకొని పై ప్రాయము కలిగి సేనగా వెళ్లువారందరి సంఖ్యను తెలియచెప్పగా 37. బెన్యామీను గోత్రములో లెక్కింపబడిన వారు ముప్పది యైదువేల నాలుగువందల మందియైరి.

Isaac E. Kusuma

38. దాను పుత్రుల వంశావళి. తమ తమ వంశములలో తమ తమ పితరుల కుటుంబములలో ఇరువది యేండ్లు మొదలుకొని పై ప్రాయము కలిగి సేనగా వెళ్లు వారందరి సంఖ్యను తెలియచెప్పగా 39. దానుగోత్రములో లెక్కింప బడినవారు అరువది రెండువేల ఏడువందల మందియైరి.

40. ఆషేరు పుత్రుల వంశావళి. తమ తమ వంశములలో తమ తమ పితరుల కుటుంబములలో ఇరువదియేండ్లు మొదలుకొని పై ప్రాయము కలిగి సేనగా వెళ్లువారందరి సంఖ్యను తెలియచెప్పగా 41. ఆషేరు గోత్రములో లెక్కింప బడినవారు నలువది యొకవేయి ఐదువందలమందియైరి.

42. నఫ్తాలి పుత్రుల వంశావళి. తమ తమ వంశములలో తమ తమ పితరుల కుటుంబములలో ఇరువది యేండ్లు మొదలుకొని పై ప్రాయము కలిగి సేనగా వెళ్లువారందరి సంఖ్యను తెలియచెప్పగా 43. నఫ్తాలి గోత్రములో లెక్కింప బడినవారు ఏబది మూడువేల నాలుగువందలమంది యైరి.

44. వీరు లెక్కింపబడినవారు, అనగా మోషేయు అహరోనును తమ తమ పితరుల కుటుంబములనుబట్టి ఒక్కొక్కడుగా ఏర్పడిన ప్రధానులును లెక్కించిన వారు.

45. అట్లు ఇశ్రాయేలీయులలో తమ తమ పితరుల కుటుంబముల చొప్పున లెక్కింపబడిన వారందరు, అనగా ఇరువది యేండ్లు మొదలుకొని పై ప్రాయము కలిగి సేనగా బయలు వెళ్లిన ఇశ్రాయేలీయులందరు 46. లెక్కింపబడి ఆరులక్షల మూడువేల ఐదువందల ఏబదిమందియైరి.

# <u>లేవీ గోత్రము వారు కేవలం యావెకు సేవ చేయువారు మాత్రమే గనుక వారిని లెక్కించవద్దని చెప్పాడు:</u>

47. అయితే లేవీయులు తమ పితరుల గోత్రము చొప్పున వారితో పాటు లెక్కింపబడలేదు.

48. ఏలయనగా యావె మోషేతో ఈలాగు సెలవిచ్చియుండెను నీవు లేవీ గోత్రమును లెక్కింపకూడదు.

49. ఇశ్రాయేలీయుల మొత్తమునకు వారి మొత్తమును చేర్చకూడదు.

Isaac E. Kusuma

50. నీవు సాక్ష్యపు గుడారము మీదను దాని ఉపకరణములన్నిటిమీదను దానిలో చేరిన వాటన్నిటి మీదను లేవీయులను నియమింపుము. వారే మందిరమును దాని ఉపకరణములన్నిటిని మోయవలెను. వారు మందిరపు సేవ చేయుచు దానిచుట్టు దిగవలసినవారై యుందురు.

51. మందిరము సాగబోవునప్పుడు లేవీయులే దాని విప్పవలెను, మందిరము దిగునప్పుడు లేవీయులే దాని వేయవలెను. అన్యుడు సమీపించిన యెడల వాడు మరణశిక్ష నొందును.

## ఇప్పుడు యాజ్కత్వానికి యావె పెట్టిన ఏజ్ లిమిట్ ఏమిటో చూద్దామా!

సంఖ్యా 4:3. ముప్పది యేండ్లు మొదలుకొని, యేబది యేండ్లవరకు ప్రాయము కలిగి, ప్రత్యక్షపు గుడారములో పనిచేయుటకు సేనగా చేరగలవారందరి సంఖ్యను వ్రాయించుము.

సంఖ్యా 4:3 ముప్పది యేండ్లు మొదలుకొని, యేబది యేండ్లవరకు ప్రాయము కలిగి, ప్రత్యక్షపు గుడారములో పనిచేయుటకు సేనగా చేరగలవారందరి సంఖ్యను వ్రాయించుము.

సంఖ్యా 4:23 ముప్పది యేండ్లు మొదలుకొని యేబది యేండ్లవరకు వయస్సు కలిగి ప్రత్యక్షపు గుడారములో సేవచేయుటకు సేనలో పనిచేయ చేరువారందరిని లెక్కింపవలెను.

సంఖ్యా 4:30 ముప్పది యేండ్లు మొదలుకొని యేబది యేండ్లవరకు వయస్సు కలిగి ప్రత్యక్షపు గుడారములో పనిచేయుటకు సేనగా చేరువారందరిని లెక్కింపవలెను.

సంఖ్యా 4:34 అప్పుడు మోషే అహరోనులు సమాజప్రధానులను కహాతీయులను, అనగా వారివారి వంశముల చొప్పునను వారివారి పితరుల కుటుంబముల చొప్పునను ముప్పది యేండ్లు మొదలుకొని

సంఖ్యా 4:38 గెర్షోనీయులలో వారివారి వంశములచొప్పునను వారి వారి పితరుల కుటుంబముల చొప్పునను లెక్కింపబడిన వారు, అనగా ముప్పది యేండ్లు మొదలుకొని

సంఖ్యా 4:43 అనగా ముప్పది యేండ్లు మొదలుకొని యేబది యేండ్లవరకు ప్రాయము కలిగి ప్రత్య క్షపు గుడారములో సేవ చేయుటకు సేనగా చేరువారు

సంఖ్యా 4:47 ముప్పది యేండ్లు మొదలుకొని యేబది యేండ్లవరకు ప్రాయము కలిగి తమ తమ వంశముల చొప్పునను తమ తమ పితరుల కుటుంబముల చొప్పునను లెక్కింపబడినవారు

Isaac E. Kusuma

సంఖ్యా 4:23, 30, 34, 38, 43, 47

మొత్తం 7 రిఫరెన్సులు ముప్పది యేండ్లు మొదలుకొని, యేబది యేండ్లవరకు ప్రాయము కలిగిన వారు యాజకత్వం చేయాలని అదీ ఒక్క లేవీ గోత్రములోనే చెయ్యాలని యావె నిర్ణయించియున్నాడు. ఆవిధంగా లేవీ గోత్రములోని ఏజ్ లిమిట్ ని బట్టి యాజకులుగా నిర్ణయించడం జరిగినది.

1.సమూయేలు 13: 1. సౌలు ముప్పది ఏండ్లవాడై యేలనారంభించెను. అతడు రెండు సంవత్సరములు ఇశ్రాయేలీయులను ఏలెను.

<u>లూకా 3:23. యషువ (బోధింప) మొదలుపెట్టినప్పుడు ఆయన దాదాపు ముప్పది ఏండ్ల యీడుగలవాడు;</u>

పాత నిబంధన కాలములోనే యాజకత్వానికి ఒక ఏజ్ లిమిట్ పెట్టి పైగా ఒక్క లేవీ గోత్రాన్నే యాజకత్వానికి నియమించిన యావె క్రొత్త నిబంధన కాలానికి వచ్చేసరికి అవన్నీ కొట్టిపేసి ఎవరిని బడితే వారిని సేవ చెయ్యమని చెప్పి పంపించాడా? పాత నిబంధన నియమావళి ప్రకారం అక్కడ స్త్రీ బోధకులు ఎవరైనా ఉన్నారా? లేవీ గోత్రములో స్త్రీ బోధకులను తన సేవకు నియమించినట్లు ఒక్క రిఫరెన్సు అయినా ఉందా? విశ్వాసులు అసలు బైబిలు చదువుతున్నారా? పద్ధతిగా వాక్యం నేర్చుకుంటున్నారా? ఒకసారి ఆలోచించండి.

బైబిలుకు వ్యతిరేకంగా మాట్లాడే కొన్ని సాతాను శక్తులు ఉన్నాయి. వారు కొన్ని గ్రూపులుగా బైబిలుపై పోరాటం చేస్తున్నారు, బైబిలుపై బురద చల్లుతున్నారు, బైబిలును వక్రీకరిస్తూ, దేవునిని సహితం దూషిస్తూ, దైవసేవకులను రకరకారులుగా మాట్లాడుచున్నారు. అది ఒకరకమైన సాతాను ఆత్మ: దీనిగూర్చి ప్రకటన 13:5-8లో వ్రాయబడినది. ఒకసారి ఈ వాక్యం చదవండి:

**ప్రకటన 13:5. డంబపు మాటలను దేవదూషణలను పలుకు ఒక నోరు దానికి ఇయ్యబడెను. మరియు నలువదిరెండు నెలలు తన కార్యము జరుపనధికారము దానికి ఏర్పాటాయెను 6. గనుక దేవుని దూషించుటకును, ఆయన నామమును, ఆయన గుడారమును, పరలోకనివాసులను దూషించుటకును అది తన నోరు తెరచెను. 7. మరియు పరిశుద్ధులతో యుద్ధము చేయను వారిని జయింపను దానికి అధికారమియ్యబడెను. ప్రతి వంశము మీదను ప్రతి ప్రజ మీదను ఆయా భాషలు మాటలాడువారిమీదను ప్రతి జనము మీదను అధికారము దానికియ్యబడెను. 8. భూనివాసులందరును, అనగా జగదుత్పత్తి మొదలుకొని వధింపబడియున్న గొఱ్ఱెపిల్లయొక్క జీవగ్రంథమందు ఎవరి పేరు వ్రాయబడలేదో వారు, ఆ మృగమునకు నమస్కారము చేయుదురు.**

Isaac E. Kusuma

అదే ఆత్మ ఈనాడు మతోన్మాధులను నడిపిస్తున్నది. దేవుని ఆత్మ ఉన్నవారు వీరిని పసిగట్టి వీరికి కొంచెం దూరంగా ఉంటూ పాములవలె వివేకులును పావురములవలె నిష్కపటులై వారి సేవ వారు చేస్తూ ఉంటారు. పందుల ముందు ముత్యాలు వెయ్యకూడదని, పరిశుద్ధమైనది కుక్కలకు పెట్టకూడదని వారు గ్రహించి వివేకముతో, జ్ఞానముతో సువార్త చేస్తూ ఉంటారు. విత్తనాలు మంచినేలను వెయ్యాలి గాని ఎక్కడబడితే అక్కడ వెయ్యకూడదు అనే సంగతి వీరు బాగుగా ఎరిగినవారై వారి సువార్త వారు చేసుకుంటూ వెళుతూఉంటారు.

గనుక నేను మీకు ముఖ్యంగా చెప్పాలనుకున్నది ఏమిటంటే ... దేవుని పిలుపు ఉంటేనే మీరు సేవ చెయ్యండి. మీరు ఏ ఏజ్ లో దేవుని సేవకు వచ్చారో ఒకసారి ఆలోచించుకోండి. మీరు మీ యవ్వనకాలములో ఏమి చేసారు? మీరు ఎలా దేవుని సేవకులో ఒకసారి చెక్ చేసుకోండి.

**వి.వా 3:27 యౌవనకాలమున కాడి మోయుట నరునికి మేలు.** యవ్వనకాలమున ఉద్యోగాలు చేసుకుని రిటైర్ అయ్యిపోయాక దేవుని సేవ చేస్తున్నాను అంటే అది చెల్లదు గదా! ఒక ముసలివాడు యవ్వనస్తునివలె కన్యకను పెండ్లి చేసుకోవాలనుకోవడం ఎంత బుద్ధిహీనతో మీరు చేసేది కూడా అదే బుద్ధిహీనతను పోలిఉన్నదని మర్చిపోకండి. అదే విధంగా ముసలితనంలో మిలట్రీలో జాయిన్ అవ్వాలనుకున్నా డిపార్ట్ మెంట్ ఒప్పుకోదు గదా! రూల్స్ ఒప్పుకోవుగదా! ఒకసారి చెక్ చేసుకోండి.

దేవుని పిలుపు లేకుండా దేవుని సేవ చేస్తే కఠినమైన శిక్షకు గురి కావలసివస్తుంది. అక్రమంగా సువార్త అనే ఈ పొలములోకి చొరబడి దేవుని శాపానికి గురికాకండి.

## యాకోబు 3:1. నా సహోదరులారా, బోధకులమైన మనము మరి కఠినమైన తీర్పు పొందుదుమని తెలిసికొని మీలో అనేకులు బోధకులు కాకుండుడి.

Isaac E. Kusuma